

# ఇల్లరికపుటల్లుడు

## మాదిరెడ్డి సులోచన

ఆరోజా కొత్తగా మా ఊరు అంటే మావారు ఉద్యోగం చేస్తున్న ఊరికి వెళ్ళాను. నా అమ్మగార్కి నాకంటే అంతా చిన్నప్పిల్లలే. ఆమె నావెంట రాలేదు. మా అదృష్టమో దురదృష్టమోగాని మాకు నాయనమ్మ, అమ్మమ్మలాంటి వారు లేరు. బ్రతికి ఉన్నవారల్లా ఇద్దరే. ఒకరు మా మేనత్త, రెండో ఆవిడ పిల్లలు లేని పెద్దమ్మ.

మా మేనత్త వీధిలో కుక్కపిల్ల దొరికినా చాలు తన వైభవం చెబుతూ అన్నం, నీళ్ళు లెక్కచేయనే చేయదు.

పెద్దమ్మ ఉండంటే ఉరుము ఉరిమి మంగలం మీద పడ్డట్టే, ఏ క్షణంలో ఎవరితో దెబ్బలాడుతుందో అర్థంకాదు.

కష్టమో, నిష్ఠూరమో ఒంటరిగా బయలుదేరాను. అదో తాలూకా హెడ్ క్వార్టర్, కాబట్టి మరీ పల్లెటూరు కాదని పించింది. డాక్టరుగారు, అసిస్టెంట్ కలెక్టరు, లాయరుగారు – మావారు మంచి స్నేహితులు. ఈయన లెక్చరర్, మిగిలిన వారు పంతులూ అంటూ సరదాగా పిలిచే వారు.

నాకు వంట సరిగ్గా రాదని, రోజుకో ఎక్స్‌పెరిమెంట్ చేస్తానని లాయర్ లక్ష్మిపతి నాకు సహాయం చెయ్యటానికి సిద్ధపడివాడు.

నాకు మొహమాటంగా ఉండేది.

"చెల్లాయ్! నలభీమపాకం అంటే ఎలా ఉంటుందో నా చేతి వంట రుచి చూశాక తెలుస్తుంది" అనేవాడు.

"ఒరేయ్ బకాసురా, చేరావ్..." డాక్టర్ రఘు వెక్కిరించేవాడు.

"ఒరేయ్ లాయరూ! మాకు కాస్త మిగల్చరా." అని కలెక్టర్ మూర్తి అరిచే వాడు. వాళ్ళు ముగ్గురూ రాజకీయాల చర్చిస్తూ, బాడ్మింటన్ ఆడుతూ గడిపే వార. ఒకోసారి లక్ష్మిపతిగారు వెళ్ళేవారు, దాదాపు లక్ష్మిపతిగారి భోజనము మా ఇంట్లో జరిగేది.

"ఒరేయ్ నాయనా! నీ నెదో తినిపోతున్నానని ఏడ్చుకునేవ్, మీ ఆవిడకు వంట నేర్పుతున్నాను." అనేవాడు.

అదేం పాపమోగాని లక్ష్మిపతి గురించి ఎవరికీ మంచి అభిప్రాయం లేదు.

"వంట నేర్పితే నేర్పావుగాని తిండి నేర్పకు. వాసుగాడు దివాళా తీస్తాడు" మూర్తి హెచ్చరించాడు.

లక్ష్మిపతిగారు ప్రక్క ఊర్లో షావుకారు గారింటికి ఇల్లరికపు టల్లుడట. ఇతనికి పిసరంత కూడా గౌరవం లేదంటారు రఘు అవివాహితుడు. అసిస్టెంట్ కలెక్టర్ భార్య కనడానికి వెళ్ళిందట.

లక్ష్మిపతిని చూస్తే వినుగు కోపం కలిగేది. ఎక్కడయినా వంట చెయవల సిందేగాని ప్రాక్టీస్ ఏం చేస్తాడు అని పించేది.

"లక్ష్మి కాఫీకి రాలేదు" అని మా వారు ఆశ్చర్యపోయేవారు.

"భోజనానికి వస్తారులెండి" అనేదాన్ని. అలాగే వచ్చేవాడు.

"చూడు చెల్లాయ్, మీ వదిన ఏవేవో పచ్చళ్ళు పంపింది ఒంటరిగాడినని. దార్లోనే కొట్టేసారు స్నేహితులు."

"ఎవ్వడా ఆ స్నేహితుడు!" రఘు నవ్వేవాడు.

"మీ వదిన అరిసెలు పంపిందన్నా, తెస్తాను." తెస్తాను దగ్గరే ఆగిపోయేవి ఆ మాటలు.

"అబ్బో మీవదిన..." అంటూ వాళ్ళా విడ గురించి రోజూ కబుర్లు చెప్పేవాడు.

"తీసుకు రాకూడదూ వదిన్ని. బోర్ కొడుతుందన్నయ్యా" అన్నాను.

"వెళ్ళినప్పుడల్లా కంట తడి పెట్టుకుని వస్తానని గోల చేస్తుందమ్మా. నేను

"సరియైన వసతి కుదిరేవరకు వదన్నాను" అన్నాడు.

మేం మాట్లాడుతుంటే మూర్తి హెచ్చరించేవాడు.

"ఒరేయ్ నాయనా! నీభార్య ముద్దులు, గుద్దులూ అంటూ ఊరించక అమ్మాయిని" అని నవ్వాడు.

"ఒరేయ్ బాబూ! మీ ఆటలు ఆడుకొండిరా. అమ్మాయి ఏదో వింటుంది కదా" అని నాగోడు చెప్పుకుంటూ "ఏను" అన్నాడు.

అలా ఓ సంవత్సరం గడిచింది. రఘు వివాహం చేసుకున్నాడు. మూర్తి భార్య కూతుర్ని ఎత్తుకుని వచ్చింది. లక్ష్మీపతి గారు ఒంటరిగా మిగిలిపోయారు అప్పుడే నాకు పూర్వపు తలనొప్పి ప్రారంభం అయింది డాక్టర్ రఘు ఇచ్చే మాత్రలు అలా వేసుకోగానే ఇలా బయటికి వచ్చేస్తున్నాయి. నాను సెలవు పెట్టి నా దగ్గరే ఉన్నారు.

"మీకు చిట్కా వైద్యాలంటే నమ్మకం లేదేమో బాబూ. ఈ ఒక్కసారి నా మాట వినండి. పెరుగన్నంలో పసరు ఇస్తాడు ఆయుర్వేద వైద్యుడు" అని మా ఇంటి ఓనర్ అన్నారు. ఆ క్షణంలో ఎవరేది చెప్పినా గుడ్డిగా ఆచరించే స్థితిలో ఉన్నాము.

"ఏమండీ లక్ష్మీపతిగారూ! మాట్లాడరేం? ఆ సంగయ్యది మీ అత్తగారి ఊరేగా." అన్నాడు.

"అప్పే నాకు నమ్మకం లేదు" అన్నాడు లక్ష్మీపతి తడబడుతూ.

"ఎంత ఖర్చయినా పరవాలేదు పిల్చుకురండి" అన్నారెయన.

"అతనొస్తే, అమ్మాయి పక్షిలా తప్పుకుంటుంటే చూస్తానా? ఆ వైద్యుని దగ్గరకే అందరం వెళ్ళాలి" అన్నాడు.

మూడు రోజులు అక్కడ ఉండాలంటే సమస్య; లక్ష్మీపతిగారు కనిపించటమే మానేశారు.

"మీరు వెళతానంటే మూడు రోజులు ఉండటం ఓ సమస్య కాదు. మా మేనకోడలు ఉంది. వాళ్ళింట్లో ఉండండి." అన్నాడు ఇల్లుగలాయన. ఆ బాధ భరించలేక ఆ పల్లెటూరు వెళ్ళాం. ఇల్లుగలాయన మేనకోడలు పెళ్ళికి వెళ్ళిందట. హోటల్ లేదు. వాళ్ళ పొయ్యిమీద అన్నం వండుకుని ఏదో భోజనం అయిందనిపించాం.





బులుసు వేంకట రమణయ్య


## ఉన్నత విద్య

విద్యలు అనేక విధాలుగా ఉన్నవి. కొన్ని ఉన్నతమైనవి, కొన్ని తక్కువ అయినవి అని అనుకోరాదు. కళాకారునికి తన కళయే గొప్పది. శాస్త్రవేత్త దృష్టిలో కళ తక్కువ ఈ భేదం స్వాభిమానం వల్ల ఏర్పడినదే!

పూర్వం, ఎవరికిష్టమైన విద్యను వారు అభ్యసించేవారు, ఆయా విద్యలలో ఆరితేరిన విద్వాంసులను ఆశ్రయించి ఆయా విద్యలలో కృతార్థులయే వారు. ఆ విద్యలు వారి స్వతంత్ర జీవనానికి ఆధారమయేవి ఇతరులకు తల అమ్ముకొని జీవించవలసిన అవసరం లేక పోయేది. వారి వారి సుఖ జీవనం ఆయా విద్యల్లో వారికిగల సామర్థ్యం పైనే ఆధారపడి ఉండేది. ఇతరుల పై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండేది.

జనాభాతో పాటు జనుల అవసరాలు పెరిగినందున సాంకేతిక, శాస్త్రీయ విద్యా వ్యాప్తి ఎంతో అవసరంగా ఉన్నది. ప్రతి సంవత్సరం కొత్త విద్యాశాలలు స్థాపించ బడుతూనే ఉన్నవి. అయినా అభ్యర్థులయిన విద్యార్థులు అభిలషించే విద్యలకు మార్గం వారికి అవకాశం కలుగడం లేదు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా యువకుల్లో స్వతంత్ర జీవనానికి ఉత్సాహం కలగడం లేదు. అన్ని శాఖలలోనూ ఉద్యోగాపేక్షయే కానవస్తున్నది. డాక్టర్ పరీక్షలోనూ, ఇంజనీరింగ్ పరీక్షల్లోనూ బాగా నెగ్గిన వారు నాకా ఉద్యోగం దొరికితే చాలననే స్థితిలోనే ఉన్నారు. వారిలోనూ నిరుద్యోగ సమస్య ఏర్పడి ఉన్నది. చదువుకోసమే ఎన్నోవేలు పెట్టుబడి పెట్టిన వీరు స్వయం జీవనం కోసం పెట్టుబడి పెట్టి సంస్థల ప్రారంభించడం సాధ్యం కాని పని.

ఈ ఇంజనీరింగు, వైద్యకళాశాలల్లో ప్రవేశం దొరకడమే దుర్లభం; దానికి పలుకుబడి ముఖ్యం కాని అర్హత ముఖ్యం కాదు. యోగ్యాయోగ్యాలతో నిమిత్తం లేదు కులమతాల ప్రాతిపదిక పైనీ, సిఫార్సులపైనీ సీటలో ప్రవేశం లభించడం సులభం! యోగ్యతననుసరించే ఆయా విద్యాశాలల్లో ప్రవేశం ఇవ్వడం ధర్మం.

మన జీవనానికి ఆహారాదులు ఎంత అవసరమో విద్యకూడా అంతే అవసరం. అంతకంటే ఎక్కువ అవసరంకూడా, మానవులందరికీ ఒకే పదార్థాలు జాతి మత వివక్షత లేకుండా ఎలా లభ్యమౌతాయో, విద్యార్థులకు వారికిష్టమైన విద్యలుకూడా లభించే పద్ధతి ఎప్పుడితే సరియైన ఉన్నత విద్యాభివృద్ధికి అవకాశం ఏర్పడుతుంది ఇష్టంలేకుండా నిర్బంధం మీద నేర్చుకొనే విద్య అభివృద్ధికి దోహదం కాదు.

వనితలకు మనవి

క్రొత్తరకం వంటలు
క్లుప్తంగా వ్రాసి పంపితే
త్వరగా పరిశీలించ వీలు —సం.

# ఇల్లరికపు టల్లుడు

మూడు రోజులు అతను మందు ఇవ్వగానే చేత్తో తీసివేసినట్లు పోయింది నొప్పి. నాకెంత హాయిగా, రిలీఫ్‌గా ఉందో. రెండు నెలల తరువాత నాల్గు గంటలు నిదుర పోయాను.

"ఏమే శాంతీ! ఇక్కడేదో లింగం ఉందట. ఒకసారి దర్శనం చేసుకువద్దాం." మావారు లేపారు. లేచి తయారయ్యాను.

"తల నొప్పి తగ్గిందిగాని ఆకలి దంచేస్తుందండీ. కాసిన్ని బియ్యం పడేసి పోదాం" అన్నాను.

"మరిచేపోయాను శాంతీ. లక్ష్మీపతి కనిపించాడు. వాడికేదో అర్జంటు పని తగిలి వచ్చాడట. సాయంత్రం నాళ్ళింటికి భోజనానికి పిలిచాడు." అన్నారు. నిజంగా నాకు పెద్ద భారం దింపినట్లు అయింది. కర్రలతో వంట చేయటం అంటే అలవాటు లేనందువల్ల కళ్ళు మండుతున్నాయి. ఈ పూట గండం గడిస్తే, అయిదు గంటల బస్సుకు వెళ్ళి పోవచ్చు అనుకున్నాను.

గుడికి వెళ్ళి, ఆ ప్రక్కనే ఉన్న లక్ష్మీపతిగారి అత్తగారింటి అడ్రసు వెతుకుతూ వెళ్ళాం.

"అదే వీరయ్యగారి పెద్దమ్మాయి భర్త గురించే అడుగుతున్నారు." అన్నాడు ఆసామి. ఆ ఊర్లో లక్ష్మీపతిగార్కి స్వంత పేరు లేదు. వీరయ్యగారి పెద్దమ్మాయి భర్తగానే తెలుసు.

'వీళ్ళంతా నవ్వుకున్నంత అట్టడుగున లేదు పరిస్థితి. పెద్ద బంగళా, ఇంటి ముందు తోట, అందం ఉంది. పల్లెల్లో కూడా అంతమంచి ఇళ్ళున్నాయంటే నమ్మ శక్యం కాదు. లక్ష్మీపతి కంగారుగా వచ్చాడు. "వచ్చారా!...నేను చెప్పకుండా వచ్చానని అలక సాగిస్తారనుకున్నాను." అన్నాడు

"మీ మీద కోపం ఏమిటన్నగార్లా" అన్నాను.

"ఊఁ.. అవును తల నొప్పి యెలా ఉంది?' అని అడిగాడు. అతని ముఖం యెందుకో అప్రసన్నంగా ఉంది.

"తగ్గిందన్నయ్యా."


"తగ్గిందా. పెరటి చెట్టు మందుకు రాదని అతడిని ఈ ఊర్లో యెవరూ పట్టించుకోరు రండి." అతను ఆహ్వానించాడు. అతని వెంట లోపలికి వెళ్ళాం పెద్ద హాలు. దాంట్లో పాతకాలం ఫర్నీచర్, ఒక వైపు పెద్ద దివాన్ ఉంది. దానిపై ఓ వ్యక్తి కూర్చుని పైప్ పీలుస్తున్నాడు


'వీళ్ళనెక్కడ పట్టుకొచ్చావ్?" కంఠములో గజ్జె పంకులు గల, గల మన్నాయి.

"నా స్నేహితుడు, అతని భార్య మామయ్యా" అన్నాడు అతి వినయంగా, అతను తల పంకించాడు.

నేం హాలుదాటుతుండగా అన్న మాటలు చెవుల్లో పడ్డాయి.

"మింగమెతుకులేదు, మీసాలకు సంపంగి నూనే అన్నట్టుంది. తనకే టికానా లేదు. దోస్తులు, దొమ్మరిసాన్లు..."




జాతక విహార్
పోస్టుబ్యాగ్ 1110,
మద్రాసు - 600041.
జీవిత సమస్యలు, వృత్తి, ఆర్థిక స్థితిగతులు, వివాహము మొదలగు వానిపై జ్ఞానేశ్వర్ శర్మ జాతకంద్వారా ఖచ్చితమైన ఫలితాలను చెపుతారు. ప్రశ్నలకు, శాస్త్రీయంగాను, గణితం ద్వారాను జాతకములు లెక్కగట్టి జవాబులు ఇవ్వబడును. జన్మ సమయం వివరాలు జాతకము అవసరం.

పాస్ కండి!
పోస్టల్ కోచింగుద్వారా
8వ తరగతి పాసైనవారు ఇంటర్ ఫైనల్ 1980 పరీక్షలకు అర్హులు. 1976 లో S.S.C. లేదా 1977లో Inter పాసైనవారు B.A/B.Com Final 1980 పరీక్షలకు అర్హులు. డిగ్రీ పాసైన వారు B. Ed./M.A. Final 1980 పరీక్షలకు అర్హులు. ప్రవేశములకు ఆఖరు తేది 30-6-79. ప్రతి ప్రాస్పెక్టస్‌కు రూ. 5/- M.O. చేయండి.
Usha Evening College (Regd.)
Opp Andhra Bank
Bakaram Road, Musheerabad,
HYDERABAD-48
H O.: T. nagar MADRAS-17)

అలాగే వెనక్కి తిరిగి పరుగెత్తుదాం అనిపించింది. కాని సహనం తెచ్చుకున్నాను.

సన్న కారిడార్ దాటి మరో హాల్లోకి అడుగు పెట్టాము: ముగ్గురమ్మాయిలు కూర్చుని పేకాడుకుంటున్నారు. మమ్మల్ని వింత జంతువుల్లా చూస్తున్నారు. నాకు వాళ్ళ చూపులు వాడి ముళ్ళలా గుచ్చుకుంటున్నాయి. వాళ్ళను దాటి లోపలికి వెళ్ళాం ప్రక్కనే లక్ష్మీపతిగారి గది ఉంది. మేము గదిలో అడుగు పెట్టాం. మా వెనుక నిండు కుండ బద్దలైనట్టు నవ్వులు వినిపించాయి.

"కూర్చోనమ్మా... కూర్చోండి" అని బయటికి వెళ్ళాడు.

అక్కడ పందిరి మంచం, డ్రెస్సింగ్ టేబుల్ దగ్గర స్టూల్ తప్ప మరేం లేను. నేను స్టూల్ లాక్కుని కూర్చున్నాను. ఆయన మంచం వారగా కూర్చున్నారు. గదిలోని వస్తువులు, వాళ ఐశ్వర్యం తెలుపుతున్నాయి. మేం ఇద్దరం దిక్కులు చూస్తూ కూర్చున్నాము.

"వీరే శ్రీదేవి..." లక్ష్మీపతి ముఖం నిండా నవ్వు పులుముకుని వచ్చాడు. అతని వెనుకే అమెరికన్ జార్జెట్ చీరలో, వంటినిండా నగలతో సర్కస్ నుండి దిగేయిరా అన్నట్టు వచ్చింది.

"నమస్తే!" అన్నారు లేచి నిలబడి.

ఆమె దృష్టి నాపై పడింది. తీక్షణంగా చూసింది యెందుకో అర్థంకాలేదు. లక్ష్మీపతి ముఖం వెల, వెల బోతుంది.

"ఏమండీ !! మీకు ఉద్యోగం లేదుగాని, బుర్ర కూడా లేదా? అందరిని పడక గదిలో మంచంపై కూర్చో బెడతారా ?" మా వారు చెప్పిన లేవారు.

"నమస్తే ! మీరు కూర్చోండి. మా వారికి అసలు పద్ధతులు చెబుతున్నాను. రండి." అన్నది. ఆమె వెంట వెళ్ళాం. ప్రక్కనేఉన్న కొట్టుగదిలో నాల్గు పాత కుర్చీలున్నాయి. అక్కడ కూర్చోబెట్టింది.

"చెప్పండి ఏం తీసుకుంటారు ? కాఫీ టీయా ?" అన్నది దర్పంగా.

"భోజనము సమయమవుతుంది. టీ, కాఫీలు యెందుకు ?" అన్నారు మావారు.

"మీకన్నా, కాఫీ, భోజనము సమయం తెలుసు, మావారికేం తెలియదు పాచి ముఖాన ఫలహారం పెట్టినా తింటారు." అన్నది నవ్వుతూ.

"బెడ్‌కాఫీ రాగానవని మా ఆవిడకు కోపంగా..." లక్ష్మీపతి నవ్వాడు.

"నేను కూర్చుంటాను. మీరు వెళ్ళి రండి. మగాళ్ళబంతి లేస్తుంది మళీ మీకు ప్రత్యేకంగ వడ్డిస్తారా.?" అన్నది శ్రీదేవి.

లక్ష్మీపతి యెవరో తరుముతున్నట్టు వెళ్ళిపోయాడు. వెళ్ళి ఏర్పాట్లు చూసి మావార్ని పిలుస్తాడేమో అనుకున్నాను.

"మాకు యెప్పుడూ వచ్చేపోయేవారే నండి. మా ఇంటివారి ఖర్చు కంటే బయటివారి ఖర్చే యెక్కువ."

"మేం నలుగురం అక్కాచెల్లెలం. మగపిల్లలు లేరు. పెద్దల్లుడు ఇంట్లో ఉంటే తనకేమయినా పరవాలేదని నాన్నగారి అభిప్రాయం అయన ఈ దేశంలో పుట్ట వలసిన మనిషి కాదనుకోండి."

"మాకు పుట్టగానే బంగారు తొడుగు కొన్నారు." ఇలా తనవారి గొప్పలు, తనవి చెబుతుండగా నే అరగంట గడిచింది. ఆవిడలో మరో సుగుణం ఉంది. అసలు యెవ్వరినీ మాట్లాడనివ్వదు. ఆమె రేడియో అయితే మేం శ్రోతలమయ్యాం.

నేనున్నానంటూ ఆకలి గుర్తు చేసింది.

మా వారిని లేవమన్నట్టు చూశాను. ఆయన శ్రద్ధగా ఆవిడ చెప్పే ఆస్తి వివరాలు వింటున్నారు.

బ్రేవ్ మంటూ వచ్చాడు లక్ష్మీపతి.

శ్రీదేవి లేచింది.

"మీరు కూర్చోండి. నేను అన్నం తిని, బొట్టుతెస్తాను." ఆవిడ వెళ్ళిపోయింది. నాకప్పుడు మావారిపై అనుమానంవచ్చింది. ఈ మహాశయుడు అసలు సరిగ్గా విన్నాడా! అతను భోజనానికి పిలిస్తే, మమ్మల్ని అక్కడ కూర్చోబెడతాడా! మా ఇంట్లో గల్లీ గల వాట్లాడే మనిషి. మాటలు రానట్టుండి పోయాడేం ?


తొమ్మిది గంటలకు ఆవిడ కుంకం భరిణ, వక్కతో వచ్చింది. "ఈ సారి వచ్చినప్పుడు, వచ్చిచెప్పి భోజనానికి రండి." అని ఆహ్వానించింది. ఒక్కసారి పూల్స్ అయింది చాలదా? తల్లీ అనుకున్నాను. కడుపులో తిప్పుతుంది మెల్లగా లేచాను. వస్తాం అని చెప్పి బయటపడ్డాం. వాళకు కనిపించనంత దూరం రాగానే మా వారిని నిలదీసాను.

"నిజంగా అతను పిలిచాడు !"

"ఛ. పిలువంది పిలిచాడని యెలా చెబుతాను ?" అన్నారాయన "నాకు కళ్ళు తిరుగుతున్నాయి. మళీ తలనొప్పివస్తుంది" అన్నారు. అదో పెద్దెల్లూరు. అక్కడ హోటల్సు వున్నట్టు తోచదు.

మావారు సీరియస్‌గా ఆలోచించారు. మళీ నాకు తల నొప్పి వస్తే ఆయనకు తలనొప్పి.

తిన్నగా బస్ స్టాండ్‌కు వెళ్ళాము. మిరపకాయ బజ్జీలు, టీ త్రాగి ఉన్నాయి. ఇద్దరం టీ తాగాము. ఇంటికి వచ్చాం. నాకు ఆకలి మండి పోతుంది అప్పుడు వంటింట్లోకి వెడితే ఇంటాయన ఏమను కుంటాడో ! ఆలోచిస్తూ ఇల్లు చేరాం. ఆయన తలుపు తీసి తన గదిలోకి వెళ్ళి



పోయాడు. ఆయన తన బంధువులింట్లో భోజనం చేస్తున్నారట.

నేను పిడకల్తుంచి పొయ్యిలో వేశాను. రాజుకుంటుంది పొయ్యి. "ఈ ఒక్క పూటకు కళ్ళు మూసుకుంటే తెల్లారి పోతుంది శాంతీ!"

"ముక్కు మూసుకుంటే ఏ సమస్య ఉండదు." అన్నాను కోపంగా.

వారేం మాట్లాడలేదు. బియ్యం కడిగి పొయ్యిమీద పెట్టాను. పప్పు డి అయిపోయింది. ఉడుకుతున్న అన్నంలో ఉప్పు, కారం, పసుపు, మిగిలిన నూనె, ఉల్లిపాయలు పడవేశాను. ఎండిపోయిన కరివేపాకు రెమ్మలు కనిపించాయి. అవి వడేశాను. అన్నం ఉడికేవరకు అశాంతిగా, వారి ప్రవర్తన ఆలోచిస్తూ కూర్చున్నాను. మా వారు ఓ కునుకు తీసారు. ఆ ఉడికీ, ఉడకని అన్నం ప్లేటుల్లో వడ్డేసుకుని, అవురావురుమంటూ తింటుంటే 'ఆకలి రుచి ఎరుగదు' అన్న సామెత గుర్తుకు వచ్చింది. "కళ్ళు మూసుకుంటే హాయిగా" అన్నాను కవ్వింపుగా.

"పిడి కడుపు మండిపోనూ!" అని స్నేహితుని తిట్టారు. "నెధవ మనల్ని అక్కడ కూర్చోబెట్టి వెళ్ళి, తిని, ప్రేమ మనటానికి సిగ్గు లేకపోయిందా" అన్నారు.

"నాకింకా ఆశ్చర్యం అతను మనల్ని పిలిచాడు!"

మా వారికి కోపం వచ్చింది. ఆ కోపం నా పైన చూపలేక ధమ్మును గ్లాసుక్రింద వడవేశారు.

"నేను అంత అబద్ధాలకోరుగా కని పిస్తున్నానా" అని, నేను మాట్లాడలేదు. తాడు తెగేవరకు లాగొద్దని.

మా ఊరొచ్చాము. తలనొప్పి తగ్గింది. వారంరోజులు గడిచినా లక్ష్మీపతిజాడ కనిపించలేదు. మా వారితో అంటే 'వాడి పేరెత్తకు.' అని కసురుకున్నారు.

ఓ రోజు మ వ్రాన్ను పీక్కుపోయిన ముఖంతో వచ్చాడు లక్ష్మీపతి. అతన్ని చూడ గానే ఉవ్వెత్తున కోపం వచ్చింది. వెంటనే తమాయించుకున్నాను. ఛీ...ఛీ.. మనను యెవరికయినా ఏదయినా పెడితే తిరిగి ఇస్తారా అనుకున్నాను. అతనికి మామూలుగా కాఫీ, టిఫిన్ పెట్టాను. అతను కళ్ళు తుడుచుకున్నాడు.

"శాంతీ! నన్ను క్షమించమ్మా" అన్నాడు.

నేను మాట్లాడలేదు

"ఊహూ! తల్లి తండ్రులకు భారమైన కొడుకునమ్మా. వాళ్ళు చదువు చెప్పించలేక ఇల్లరికం పంపారు. ఏనాడయితే వీరయ్య అల్లుడిని అయ్యానో ఆనాడే నేను చచ్చి పోయాను. ఆయన, ఆయన కూతురు ఏది చెబితే అది చేస్తున్నాను. వాళ్ళ దృష్టిలో వాళ్ళు తప్ప ఈ ప్రపంచములో యెవరూ మనుషులు కారు. అందరూ వాళ్ళింటికి తినడానికే వస్తారు ముఖ్యంగా నా కోసం వచ్చేవాళ్ళు..." అన్నాడు బాధగా.

"మీ సంపాదన మీరు సంపాదించు కుంటే ఈ బాధ ఉండదుగా"

"ఇన్నాళ్ళు నన్ను పుట్‌బాల్‌లా తన్నారు ఇటు కొడితే అటు, అటు కొడితే ఇటు అన్నట్టుంది. 'లా' చదవమన్నారు చదివాను. ప్రాక్టీసు వద్దు వ్యవసాయం చూడమంటారు. ఆ ఊరిలో ఉంటే ఊపిరాడదు. ఒక్కరికీ నేనంటే గౌరవంలేదు" అన్నాడు ఆవేశంగా.

"ఆ విషయాలు తెలిసి మీరు మమ్మల్ని యెందుకు పిలిచారు?"

"క్షమించమ్మా! నా స్వంత వాళ్ళకు చెప్పుకోని బాధ నీతో చెబుతున్నాను. ఇన్ని సార్లు ఇక్కడ తిన్నాను నిజానికి, మీరు నా ఇంట్లో ఉండాలి శ్రీదేవిని అంగీకరింప చేయాలని యెంతో ప్రయత్నించాను. వల్ల కాదంది. ఆ రోజు వాసు కలిస్తే భోజనానికి పిలిచాను వాసు స్వభావం నాకు బాగా తెలుసు. వాడు అలా పిలిస్తే రాడు. రాడన్న నమ్మకంతో పిలిచాను" అతను తల దించు కున్నాడు. నా కోపం పోయింది. జాలి వేసింది.

నిజమే ఆయన సాధారణంగా బయటికి వెళ్ళటం అంగీకరించరు. పెళ్ళి, పేరంటాలకు వెళితే ఇంటికివచ్చి భోజనం చేస్తారు. 'నే నెక్కడ ఒక్క పూట సుఖపడిపోతానో అని ఏడుపు!' అని కవ్విస్తుంటాను. ఆ రోజు అనారోగ్యరీత్యా ఆయన అభిమానం చంపుకున్నారేమో.

"శాంతీ! రోజూ బాధపడని రోజు లేదు..." అన్నాడు కళ్ళు తుడుచుకుని.

"నాకు తెలిసినంత వరకు సంపాదన లేని వారే చులకనగా చూడబడతారన్నయ్యా."

"అవునమ్మా. వాళ్ళకు నచ్చిన ఉద్యోగం నాకు దొరకదు. అందుకే వచ్చేసాను. బి డి. ఓ. గారి దగ్గర చిన్న ఉద్యోగం దొరికింది. చేసుకుంటాను. అది మా వీరయ్యగారికి తెలిస్తే వీరావేశం తెచ్చుకుంటాడు. ఐ డోంట్ కేర్..." అతన్ని చూసి బాధ పడటం తప్ప ఏం చేయలేం. 'పాపం ఇల్లరికపు టల్లుడు!' అనుకున్నాను. ఆ చిన్న ఉద్యోగం చేస్తూ వ్యక్తిగా నిలబడాలని కోరుకున్నాను. మా వారికి మంచి వార్త చెప్పాలని యెదురు చూస్తూ కూర్చున్నాను.

